# నవ్వాలోయ్ నవ్వాలి



గుత్తుల శ్రీనివాసరావ్

# నవ్వాలోయ్ నవ్వాలి

## (నవ్వుల హరివిల్లు)



రచన :

షేక్. అస్లాం షరీఫ్

సెల్: 9441167616

**నవరత్న బుక్ హౌస్**

28-22-20, రహిమాన్ వీధి, అరండల్‌పేట,

విజయవాడ-2.

**నవ్వాలోయ్ నవ్వాలి**
(నవ్వుల హరివిల్లు)

రచన :
**షేక్ అస్లాం షరీఫ్**

ముఖచిత్రం :
**ప్రకాష్,** గుడివాడ.

© **నవరత్న బుక్ హౌస్**
విజయవాడ - 2.

టైప్ సెట్టింగ్ :
**శ్రీ శ్రీనివాస గ్రాఫిక్స్**

**100-00**

ముద్రణ :
**అక్షరం ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
విజయవాడ - 2.

# నవ్వాలోయ్ నవ్వాలి

పెళ్ళివారు అవాక్కయ్యే దెప్పుడు ?

గుళ్ళో పెళ్ళి కొచ్చిన వారు పెళ్ళి కానుకలను హుండీలో వేశామని చెప్పినప్పుడు.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

ఆంజనేయులు అనేపేరు గల వ్యక్తికి తిక్కరేగే దెప్పుడు?

పెళ్ళి చూపుల్లో అమ్మాయిని పాటపాడమంటే హనుమాన్ చాలీసా పాడినప్పుడు.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

ప్రతీ దాంట్లోనూ కొసరు అడిగేవాడు ?

టైలర్‌కి బట్టలిస్తూ కొద్దిగా దారం ఎక్కువ వేసి కుట్టమనే వాడు.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

చమత్కారి భర్త ?

ధనండెలో రైళ్ళు పరిగెడుతున్నట్లు అనిపిస్తుందండీ ? అని భార్య అంటే కనీసం అవైనా కరెక్ట్‌టైంకి వెళ్తున్నాయా ? అనేవాడు.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

భర్త బుర్రగోక్కునే దెప్పుడు?

నీకేమీ తెలీదంటూ నన్ను ఆడిపోసుకుంటారు. ఆ తెలియని తనంవల్లే మిమ్మల్ని పెళ్ళి చేసుకున్నాను అని భార్య అన్నప్పుడు.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

రైతుల ఆత్మహత్యలు ఆగిపోవాలి అంతే ?

మేఘం కన్నీరు కార్చాలి.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

వార్తా ప్రియులు ?

మనవడు T.V. లో న్యూస్ చూస్తూ వుంటే తండ్రి పేపర్ చదువుతుంటే తాత రేడియో వింటాండట.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

వాస్తు శాస్త్రజ్ఞుడు నివ్వెరపోయేదెప్పుడు?

నసపెట్టకుండా పెట్టింది తిని ఒక మూల పడివుండమని మా కొడుకులు మందలిస్తున్నారు. వాస్తు ప్రకరాంగా ఏ మూల వుంటే బాగుంటుందో చెబుతారా ? అని ఒక వృద్ధదంపతులు తనను సలహా అడిగినప్పుడు.

* * * * *

బ్రతికి చెడ్డ బిచ్చగాడు ?

ఫ్రిజ్‌వాటర్ దానం చెయ్యండమ్మా! అనరిచేవాడు.

* * * * *

బుద్ధిపోనిచ్చుకోని పోస్ట్‌మేన్?

ఎవరైనా అధికంగా మాట్లాడితే కార్డంత విషయాన్ని కవరంత చేస్తున్నావెందుకు ? అనడిగేవాడు.

* * * * *

సినిమాల పిచ్చివున్న విద్యార్ధి ?

రాబోయే పబ్లిక్ పరీక్షల్లో పాసైతే గుడికి వస్తానని కాకుండా దేవుని సినిమాచూస్తానని మ్రొక్కుకునేవాడు.

* * * * *

దేవుడు నిర్ఘాంతపోయే దెప్పుడు ?

భక్తా!ఏమి నీ కోరిక ? అని దేవుడడిగితే తలచినప్పుడల్లా ప్రత్యక్షమయ్యే వరమివ్వుస్వామీ! అని భక్తుడు కోరినప్పుడు.

* * * * *

మాటల రచయిత అయోమయంలో పడేదెప్పుడు ?

మన సినిమాకు సంబంధించిన ప్రెస్‌మీట్ రేపు జరుగుతోంది. మనటీం ఎలా మాట్లాడాలో అందిరకీ డైలాగ్ రాసివ్వు అని దర్శకుడన్నప్పుడు.

* * * * *

సంగీత విద్వాంసుడు అవాక్కయ్యేదెప్పుడు ?

డప్పు, డోలు, తబలా వాయిద్యాలకన్నా సులభంగా కొట్టగలవి ఏమిటంటావు ? అనడిగితే చప్పట్లు అని ఇంటర్వ్యూలో అభ్యర్థి అన్నప్పుడు.

* * * * *

తెలివైన యూనియన్ నాయకుడు ?

చూడండి! మాపంక్చువాలిటీ అని లంచ్‌టైంలో సరైన టైమ్‌కి క్యాంటీన్‌కు వచ్చిన కార్మికులను యాజమాన్యానికి చూపిస్తారు.

* * * * *

భక్తులు తెల్లబోయే దెప్పుడు ?

దేవుడి వరాలు లభించని భక్తులకు జాతకాలు మార్చే ఏర్పాటుందని గుడి ముందు బోర్డున్నప్పుడు.

* * * * *

దేవుళ్ళు ఎక్కువగా కొండలపైనే కొలువుంటా రెందుకు ?

తమను దర్శించడానికి వచ్చే భక్తులకు ఓర్పు- సహనం ఎంతమేరకు ఉన్నాయో పరీక్షించాలన్న కోరికతో.

* * * * *

మితభాష అంటే ?

**స్వామి :** నాకెలాంటి కోరికలూకోరే అవసరం లేకుండా చూడు అని దేవుడ్ని కోరుకోవడం.

* * * * *

పది కాలాల పాటు చల్లగా వుండమని దీవిస్తారెందుకని ?

దేవుడు దశావతారాలు ఎత్తాడు కాబట్టి.

* * * * *

గుళ్ళూ గోపురాల దగ్గర చెప్పుల స్టాండ్‌లతో పాటు అదనంగా ఏర్పాటు చేయాల్సినవి ?

హెల్మెట్ స్టాండ్‌లు

* * * * *

నాస్తికుడంటే ఎవరు ?

లేదులేదాంటూనే ఒకటికి పదిసార్లు దేవుడ్ని తల్చుకునే వాడు.

* * * * *

దేవదానవుల కన్న మానవుడే గొప్ప ఎందువల్ల ?

దేవదానవుల ఇద్దరూ కలిసి సముద్ర మధనం చేస్తే మానవుడోక్కడే మేఘమధనం చేయడం వల్ల.

* * * * *

ప్రత్యక్షమైనదేవుడు నిర్ఘాంత పోయేదెప్పుడు ?

ఏం కావాలో కోరుకో ? అన్న దేవుడితో నరుడే నారాయణుడు అన్నారు.

* * * * *

కదా–అందుకని నేటి నుండి వరాలిచ్చే శక్తి ఇవ్వమని బక్తుడు కోరినప్పుడు.

దేవలోకం విస్తుపోయేదెప్పుడు ?

మానవులు నన్ను మథిస్తున్నారు కాపాడండి అని వరుణదేవుడు బిగ్గరగా కేకలు వేసినప్పుడు.

* * * * *

నిజమైన అకౌంటెంట్ ?

గుళ్ళో సహస్రనామార్చన చేయిస్తూ పూజారి ఒక్కొక్కనామాన్ని పఠించినప్పుడల్లా లెక్క పెట్టుకుంటూ వేరిఫై చేసుకునేవాడు.

* * * * *

అత్తమామలు ఆశ్చర్య చకితులయ్యేదెప్పుడు ?

పెళ్ళిలో అత్తమామలు కాళ్ళు కడుగు తుంటే అమ్మాయిని నాకు కట్టబెట్టి చేతులు కడిగేసుకుంటాన్నారా! అని అల్లుడు అన్నప్పుడు.

* * * * *

మగ పెళ్ళివారు షాకయ్యేదెప్పుడు ?

కట్నం బాగా అడుగుతున్నారు మరి కాపురం మొత్తం అమ్మాయి చెప్పినట్లు నడుచుకుంటారా? అని ఆడపెళ్ళివారు అడిగినప్పుడు.

* * * * *

భలే కాంట్రాక్టర్ ?

ఎక్కువ కట్నం తెచ్చేకోడలి కోసం అమ్మాయిల తల్లి దండ్రుల నుండి టెండర్లు పిలిచేవాడు.

* * * * *

రసిక హృదయుడంటే ?

శుభలేఖలో శ్రీరస్తు, శుభమస్తుతోపాటు శోభనమస్తు అని కొట్టించేవాడు.

* * * * *

క గుణింతంలో దాగిన పెళ్ళి తతంగం ?

కట్నం– కళ్యాణం.. కార్యం..కాపురం

* * * * *

ఈ తరం తెలివైన పెళ్ళికొడుకు ?

నాకు మాత్రం అమ్మాయి ఫిగర్ బాగా నచ్చింది మిగిలిన ఫిగర్ మీరు మాట్లాడుకోండి అనేవాడు.

* * * * *

పెళ్ళికొడుకు షాకయ్యేదెప్పుడు ?

చిన్నప్పట్నుంచీ మీకు షాపింగ్ చేసే అలవాటు చేయించారటగా ఎందుకని ? అని తానడిగితే పెళ్ళికొడుకుని కొనేటప్పుడు సరైన నిర్ణయం తీసుకోగలనని అని పెళ్లికూతురు అన్నప్పుడు.

* * * * *

T.V యాంకర్‌గా పనిచేసే అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే ?

A Short break అంటూ ప్రతీ పదినిముషాలకీ ప్రాణం తీస్తుంది.

* * * * *

సిన్సియర్ రైల్వే ఉద్యోగి వరుడు ?

ముహూర్తం కట్టేటైమ్‌కే తాళికట్టు అని పంతులుగారంటే కరెక్ట్‌టైం నాకు అచ్చి రాదండని నిక్కచ్చిగా చెప్పేవాడు.

* * * * *

చమత్కారి అయిన భార్య ?

ఈ రోజు మార్కెట్ శెలవైతే తిరుగుదాం అంటావెందుకు? అనడిగితే షాపింగ్ చేస్తున్నప్పుడు షాపుల రద్దీవల్ల వాటిపేర్లు తెలీయడం లేదు శెలవు రోజైతే వాటిపేర్లు తెలుస్తాయి కదా! అని అనే భార్య.

* * * * *

అతి భయస్తుడైన వ్యక్తి ?

తన రాశిఫలాల్లో ఇంటాబయటా సమస్యలున్నాయని రాసుందని అస్తమానం డాబాపై కాలక్షేపం చేసేవాడు.

* * * * *

పెళ్లైతే మగాడిపరిధికుంచిందుకుపోతుందని ఎలా చెప్పగలం?

నాలుగక్షరాల బ్రహ్మచారి రెండక్షరాల భర్త అయినట్లే.

* * * * *

నాటికీ– నేటికీ సినీ హీరోయిన్లలో మార్పు ఏమైనా వచ్చిందా?

నాడు నటన హావ భావాలు అవసరమయ్యేవి నేడు బాడీ లాంగ్వేజ్ తెలిస్తే చాలు.

* * * * *

యమలోకానికి వెళ్ళినవాడు అదిరిపడేదేప్పుడు ?

చిత్రగుప్తుడు యమధర్మరాజుతో వీడిపాపానికి మనదగ్గర తగిన శిక్షలేదు. అందుకని వీడిని హైదరాబాద్ ట్రాఫిక్‌లో వదిలేస్తేసరి అనిచెప్పినప్పుడు.

* * * * *

సిసలైన బాధితుడు ?

సంతోషం ప్రక్కనే విషాదం, వెలుగు ప్రక్కనేనీడ, సుఖం ప్రక్కనే కష్టం భర్త ప్రక్కనే భార్య ఎప్పుడు ఉంటారనేవాడు.

* * * * *

జాతకం అడిగిన వ్యక్తి నోరెళ్ళబెట్టే దెప్పుడు ?

నాకు సరిగ్గా మాట్టాడమే చేతకాదు. మరి నేనెందులో రాణిస్తానంటారని అడిగితే బర్తగా అని జ్యోతిష్కుడు అన్నప్పుడు.

✳ ✳ ✳ ✳ ✳

తెలివైన భార్య ?

వంట చేయలేదేం ? అనడిగిన భర్తతో మన గ్యాస్ ప్రక్కింటివాళ్ళకి రెంట్‌కిచ్చాను. మనం హోటల్ నుండి క్యారియర్ తెచ్చుకుందాం అని చెప్పేది.

✳ ✳ ✳ ✳ ✳

అతిజాగ్రత్తగల పెషెంట్ ?

ఈ చెవిడ్రాప్స్ రోజుకు 2 సార్తు వేసుకోండి అని డాక్టర్ అంటే భార్య మాట విన్నాకా వినక ముందా ? అనడిగేవాడు.

✳ ✳ ✳ ✳ ✳

నిజాయితితో క్రొత్త డాక్టర్ ?

నూతనంగా అద్దింట్లో ప్రాక్టీస్ ప్రారంభించిన డాక్టర్ హాస్పటల్ గోడపై నేటి మీ ఫీజులే రేపటి నా శాశ్వత నర్శింగ్ హోమ్‌కి పునాదులు అని క్యాప్షన్ రాయించేవాడు.

✳ ✳ ✳ ✳ ✳

లోకజ్ఞానం తెలిసిన డాక్టర్?

డాక్టర్ ! అర్జెంట్‌గా మా ఆవిడను బ్రతికించండి అని ప్రాధేయపడే భర్తను అది సరేనయ్యా తర్వాత నిన్ను కాపాడే దేవరు ? అనేవాడు.

✳ ✳ ✳ ✳ ✳

డాక్టర్ బిత్తరపోయేఎప్పుడు ?

నేను వ్రాసిన మందులు వాడాక నిద్రలోనడిచే అలవాటు ఏమైనా తగ్గిందా ? అనడిగితే ఇంతకుముందు నడిచేవాడ్ని. ఇప్పుడు పరిగెడుతున్నా అని పేషెంట్ అన్నప్పుడు.

✳ ✳ ✳ ✳ ✳

చమత్కారి పేషెంట్ ?

ఆపరేషన్ చేసేటప్పుడు బాధ తెలియకుండా ఉండడానికి నీకు ఇంజక్షన్ చేస్తాను అని డాక్టరంటే ఆ ఇంజక్షనే మీరుబిల్లు ఇచ్చేటప్పుడు కూడా ఇవ్వండిసార్! అనేవాడు.

పేషెట్ విస్తుపోయేదెప్పుడు ?

సమాజంలో ప్రతీ ఒక్కరూ హాస్పటల్‌కు రావాలనే మేము హాస్పటల్ డే పెట్టింది అని డాక్టర్ మందులు వ్రాస్తూ అన్నప్పుడు.

* * * * *

డాక్టర్ ఖంగుతినేదెప్పుడు ?

డాక్టర్‌గారూ! మీరు తగ్గుతుంది. తగ్గుతుంది అంటే నా జబ్బు అనుకున్నాను కానీ నా ఆస్తి అనుకోలేదని పేషెంట్ అన్నప్పుడు.

* * * * *

అమాయకుడైన పేషేంట్ ?

డాక్టర్ రిచ్చిన ఐరన్ టాబ్‌లెట్స్ అయస్కాంతానికి అతుక్కోవటం లేదేమిటబ్బా? అని ఆలోచించేవాడు.

* * * * *

పేషెంట్ తెల్లబోయే దెప్పుడు ?

మెడికల్ షాప్‌లో కనిపించిన వ్యక్తే క్లీనిక్‌లో డాక్టర్‌గా ఉన్నప్పుడు.

* * * * *

పెద్దవయస్సు వాళ్ళు ఆధ్యాత్మిక గ్రంధాలు శ్రద్ధగా చదువుతారెందుకు ?

స్వర్గ ద్వారం వద్ద దేవుడు ఏదన్నా ఎంట్రెన్స్ పెడుతాడెమోనన్న అనుమానంతో.

* * * * *

ఆదిలోనే హంసపాదు అంటే ?

పెళ్ళిలో తలంబ్రాలు నా కన్నా అంత తొందరగా పోస్తారా. ఇంటికి రండి. మీపని చెబుతా అని పెళ్ళి కూతురు పెళ్ళి కొడుక్కి పెళ్ళి పీటల మీదే వార్నింగ్ ఇవ్వడం.

* * * * *

గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించడమంటే ?

రేపు వుద్యోగం వస్తుందోరాదో తెలియకుండానే బండెడు పుస్తకాలు మోస్తున్న బాలుడు నేడే సంపాదిస్తున్న బాలకార్మికుడ్ని చూసి నవ్వడం.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

మేధావులెప్పుడూ ఏకాంతాన్నే కోరుకుంటారెందుకు ?

పదిమందిలోనూ మెదడు పని చేస్తుంది. ఏ కాంతంలో మాత్రమే ఆలోచిస్తుంది. కనుక..!

⁕ ⁕ ⁕ ⁕ ⁕

వ్యసనాలన్నీ మానేస్తే ఎక్కువ కాలం బ్రతకవచ్చా?

ఎక్కువ కాలం బ్రతుకుతున్నట్లే అని పించవచ్చు బ్రతుకు బోర్‌కొట్టి.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

మూలిగేనక్క మీద తాటి పండు పడటమంటే ?

రాన్రాను ప్రేక్షకాదరణ కోల్పోతున్న దూరదర్శన్‌ని పే ఛానెల్‌గా మార్చాలను కోవడం.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

**వివాహం ?**

వివాహమనేది పంజరం లాంటిది బయటవున్నవాళ్ళు లోపలికి వెళ్ళాలని, లోపల వున్న వాళ్ళు బయటికి రావాలని నిరంతరం కృషి చేస్తూవుండేవి.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

**చోద్యం ?**

MLA లు MP లు తాముగెలిచిన నియోజక వర్గాలలో నివాసముండరు. కానీ ఉద్యోగులు మాత్రం పనిచేసే చోటే నివాసముండాలనటం.

⁕ ⁕ ⁕ ⁕ ⁕

ఆశావాది విమానాన్ని కనిపెడితే నిరాశావాది కనిపెట్టిందేమిటి ?

ప్యారా చూట్

⁕ ⁕ ⁕ ⁕ ⁕

బిచ్చగాడికి చిర్రెత్తుకొచ్చేదెప్పుడు ?

దానం చేయండిబాబూ! అంటే నేను చేసేవాక్‌దానం నీకు ఉపయోగ పడుతుందంటే చేస్తా అని రాజకీయ నాయకుడన్నప్పుడు.

*　*　*　*　*

అత్తకు తగ్గకోడలు ?

నా ఎదురుగా కుర్చీలో కూర్చుంటావా– నీకెంత ఇది ? అని అత్తఅంటే మీరేకదా అత్తయ్యా! మీ ఎదురుగా నిలబడి మాట్లాడేధైర్యం నాకు లేదన్నారు అనేది.

*　*　*　*　*

తెలివిగలవాడు ?

**నాన్నా:** మనకు స్వాతంత్రం ఎప్పుడొచ్చింది? అనడిగితే మన కికాదు నాన్నా– దేశానికి అని అడగాలి అని సవరించేవాడు.

*　*　*　*　*

తు.చ. తప్పని సిద్ధాంతి భార్య ?

ఆకలేస్తుంది అన్నం పెట్టవే అని భర్త అంటే ఇది రాహుకాలసమయమండి, కాసేపాగితే వర్జ్యం కూడా పోతుంది అంతవరకూ ఆగండి అనేది.

*　*　*　*　*

సిసలైన అమాయకుడంటే ?

బస్టాండ్ వద్ద జేబు దొంగలున్నారు. జాగ్రత్త అన్నబోర్డ్ చూసి, ఈ దొంగలు జేబు లేం చేసుకుంటారో? అనుకునేవాడు.

*　*　*　*　*

మామగారు ఇరకాటంలో పడేదెప్పుడు ?

పండక్కి క్రొత్త T.V. కానిస్తారా. లేకపోతే క్రొత్త సీరియల్ పూర్తయ్యేవరకూ మా ఇంటిల్లిపాదిని మీ ఇంట్లోనే ఉండమంటారా ? అని అల్లుడు అడిగినప్పుడు.

*　*　*　*　*

థియేటర్ యజమాని బిత్తరపోయేదెప్పుడు ?

సినిమా బాగా లేకుండా మధ్యలోనే వెళ్ళిపోతాను హాఫ్ టిక్కెట్ ఇవ్వండి అని ఓ ప్రేక్షకుడు అడిగినప్పుడు ?

✳ ✳ ✳ ✳ ✳

బుద్ధిపోనిచ్చుకోని సెల్‌ఫోన్స్ వ్యాపారిభార్య ?

నిన్ను చేసుకున్నప్పట్నుంచే ఎప్పుడు చూసినా మీచుట్టాలు మనింటికి వస్తూనే వుంటారేంటి ? అని భర్త అడిగితే వైఫ్ టైం ఇన్ కమింగ్ ఉచితం కదా! అనేది.

✳ ✳ ✳ ✳ ✳

హీరోయిన్ గుటకలు మ్రింగేదెప్పుడు ?

మీ కళ్ళే మీ సెక్స్ అప్పీల్ అని చెప్పారు కదా! మరి మళ్ళీ ఎక్స్ పోజింగ్ చేస్తున్నారెందుకు మేడం ? అని విలేఖర్లు ప్రశ్నించినప్పుడు.

✳ ✳ ✳ ✳ ✳

స్త్రీ జీవితంలో ఎందుకు మారదు ?

అనుక్షణం బర్తను మార్చే ప్రయత్నంలో ఉంటుంది కాబట్టి.

✳ ✳ ✳ ✳ ✳

కండక్టర్‌కు చిర్రెత్తే దెప్పుడు ?

బస్సు నీటిలో పడి కొట్టుకు పోతున్నప్పుడు ప్రయాణీకుడు ఈదుకుంటూ వచ్చి చిల్లర అడిగినప్పుడు.

✳ ✳ ✳ ✳ ✳

చమత్కార కండక్టర్ ?

బస్సులో ఓ అమ్మాయి ఏమిటండీ! స్త్రీలు కూర్చున్నచోట పొగత్రాగరాదు అని రాయించారు ? అనడగగానే అబ్బే ఏం లేదండీ. అందరూ ఇటువైపే చూస్తారు కదా అందుకని! అని నవ్వుతూ చెప్పేవాడు.

✳ ✳ ✳ ✳ ✳

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Navvaloy+Navvali**

* * *